క్లుప్తంగా

నేడు రోడ్డు నిర్మాణానికి స్పీకర్ శంకుస్థాపన

ఆమదాలవలస రూరల్: తొగరాం గ్రామం నుంచి రాగోలు జంక్షన్ వరకు గల ఆర్అండ్బీ రోడ్డు నిర్మాణానికి స్పీకర్ తమ్మినేని సీతారాం శనివారం ఉదయం శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు స్పీకర్ కార్యాలయం నుంచి శుక్రవారం ప్రకటన విడుదలైంది.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో రవీంద్రబాబు

బూర్జ: రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు బుక్ కీపర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎం.రవీంద్రబాబు అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో ఏపీఎం పి.బాబూరావు ఆధ్వర్యంలో వెలుగు సిబ్బందికి రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఏపీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే సహాయం ద్వారా వ్యవసాయ రంగంలో వృద్ధి సాధిస్తున్న విధానం, వాటికి సంబంధించిన పూర్తి వివరాల నమోదు తదితర అంశాలపై ఇస్తున్న శిక్షణ ఎంతగానో దోహదపడుతోందన్నారు. ఎంఎంఎస్ అధ్యక్షురాలు బొడ్డేపల్లి రమణమ్మ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ



విద్యాసామగ్రిని అందిస్తున్న దృశ్యం

పొందూరు: క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని విశాఖపట్నం గిరిజన కార్పొరేషన్ ఏడీ గేదెల సురేష్కుమార్ అన్నారు. లోలుగు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సురేష్కుమార్, మాధురి దంపతుల కుమారుడు పవన్ చేతన్ పుట్టిన రోజు సందర్భంగా విద్యా సామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంఈవోలు పీవీ రామరాజు, రాజారావు, హెచ్ఎం విజయబాల ఉన్నారు.

పాఠశాలలో వార్షిక తనిఖీలు



మాట్లాడుతున్న ఎంఈవో-2 శ్రీనివాసరావు

కొత్తూరు: పారాపురం మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలను ఎంఈవోలు గోవిందరావు, శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఉపాధ్యాయుల బోధన పద్ధతులను పరిశీలించారు. లెసన్ ప్లాన్తో పాటు డైరీల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

స్వయంశక్తి సభ్యుల పేర్లు నమోదు చేయాలి



మాట్లాడుతున్న పీడీ విద్యాసాగర్

నరసన్నపేట: స్వయంశక్తి సభ్యులందరినీ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన లోకేష్ యాప్లో నమోదు చేయాలని డీఆర్డీఏ పీడీ విద్యాసాగర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నరసన్నపేట, ఎచ్చెర్ల ఏసీ పరిధిలో ఉన్న పది మండలాలకు చెందిన సీఎఫ్లు, సీసీలకు లోకేష్ యాప్పై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దీంట్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో కొన్ని మండలాల్లో ఈ ప్రక్రియ జోరుగా జరుగుతోందన్నారు. మిగిలిన మండలాలు కూడా బాధ్యతగా యాప్లో సభ్యుల పేర్లు నమోదు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందించేందుకు ఈ యాప్ ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. సీఎఫ్లు తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. యాప్ నమోదులో నరసన్నపేట, పోలాకి మండలాలు ప్రగతి బాగుందన్నారు. డీపీఎం ఐబీ మోహనరావు, డీపీఎం హెచ్ఆర్ వైకుంఠరావు, ఏసీ కొండలరావు, సీసీ ఐటీ కల్యాణ చక్రవర్తి, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

భూహక్కులపై అవగాహన ర్యాలీ

పాతపట్నం: గ్రామ కంఠాలకు కూడా ఇక నుంచి సర్వ హక్కులు వర్తిస్తాయని ప్రభుత్వం ప్రకటించిందని వైఎస్సార్సీపీ నాయకుడు పనుకు మోహన్ అన్నారు. కొదూరు గ్రామంలో సర్పంచ్ పనుకు నాగమణి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకంలో భాగంగా గ్రామ కంఠంలోని ఉన్న ప్రతి ఇంటికి ఇక నుంచి సర్వ హక్కులు సమకూరేలా ప్రత్రాలు అందించనున్నారన్నారు.



జలుమూరు: రాణా గ్రామంలో పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న వైఎస్సార్సీపీ బీసీ జోనల్ ఇన్చార్జి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య



ఆమదాలవలస: మెట్టక్కివలసలో వైద్య సేవలపై ఆరాతీస్తున్న వైఎస్సార్సీపీ యువనేత ధర్మాన రామ్మనోహర్నాయుడు

ప్రజారోగ్యానికి పెద్దపీట

ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో వైద్య శిబిరాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. పౌష్టికాహార ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



నరసన్నపేట: దేశవానిపేటలో రోగులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



కొత్తూరు: మదనాపురంలో మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కొంచాడ వెంకటరావు



పోలాకి: కోడూరులో జగనన్న కంటివెలుగు శిబిరంలో సేవలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



సారవకోట: వాండ్రాయిలో వైద్య సేవలపై ఆరా తీస్తున్న పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణచైతన్య

బస్సు యాత్రకు విశేషమైన స్పందన

• ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సాధికార బస్ యాత్రకు ప్రజల నుంచి మంచి స్పదన లభించిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. బస్సు యాత్ర సందర్భంగా ఇచ్ఛాపురంలో గురువారం జరిగిన బహిరంగ సభకు ప్రజా స్పందన ఎక్కువగా లభించిందన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరిందని వివరించారు. సామాజిక న్యాయం, పేదవానికి అండగా నిలిచిన తీరు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చిన ప్రాధాన్యత దేశ చరిత్రలో మరే రాష్ట్రంలోను లేదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను, గాంధీ గ్రామ స్వరాజ్య పాలన తీసుకుని వచ్చిన ఘణన జగనన్నకు దక్కిందని కొనియాడారు. 53 నెలల కాలంలో రూ. 2.38 లక్షల కోట్ల డీబీటీలో 75 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మేలు జరిగిందన్నారు. వారి కార్పొరేషన్ ఏర్పాట్లకు చట్టం చేసిన ఘణన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. చంద్రబాబు పాలనలో సంక్షేమ పథకాలైన రేషన్ కార్డు, కాలనీ ఇళ్లు, పింఛన్ మంజూరు కావాలంటే టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ తిరగేవారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల నుంచి రాజకీయాలతో పనిలేకుండా అర్హత ఉండి దరఖాస్తు చేసుకుంటే పథకాలు మంజూరు చేసిన ఘనత జగనన్నకు దక్కిందన్నారు. ఉద్దానం కిడ్నీ వ్యాధి గ్రస్తులను గత ప్రభుత్వం విస్మరించిందన్నారు. చంద్రబాబు పాలనలో శ్రీకాకుళం జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. స్కాంలు చేసి జైలుకు వెళ్లిన చంద్రబాబుకు అండగా నిలుస్తున్న టీడీపీ నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.

ఆర్బీకే వ్యవస్థ దేశానికే ఆదర్శం

• ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఆర్బీకేని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యవసాయం అత్యంత ప్రాధాన్యమైన అంశమన్నారు. పిన్నింటిపేట సచివాలయం పరిధిలోని కోడూరు గ్రామంలో నిర్మించిన ఆర్బీకే భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అన్నదాత అభివృద్ధి కోసం ఇంతగా తాపత్రయపడే నాయకుడు ఇప్పటివరకు ఎవరూ లేరని చెప్పారు. రైతులకు విత్తనం నుంచి ఎరువులు, ఇతర ఇన్పుట్స్ అన్నికూడా అందుబాటులో ఉండేలా చేసి, వాటి ధరలను నియంత్రించేవిధంగా తీసుకుంటున్న చర్యలను అభినందించారు. కౌలురైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగి నాయుడు, వైస్ ఎంపీపీ కలగదండు తాతారావు, ఎంపీటీసీ సభ్యుడు పైల మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కణితి క్రిష్టారావు, నాయకులు సాలిన నగేష్కుమార్, గురివిల్లి అప్పారావు, చింతాడ వెంకటరావు, కూన డిల్లీశ్వరరావు, చింతాడ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపుపై

తప్పుడు ప్రచారం తగదు



జాబితాలో ఉన్న రువ్వ అశిరినాయుడు, ఇతరుల పేర్లు



జాబితాలో ఉన్న శంబాన వెంకటరావు, కనక రత్నం పేర్లు

నరసన్నపేట: మాకివలసలో ఓటర్ల జాబితాలో కొన్ని పేర్లు తొలగించారని కొందరు ఓటర్లు, టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రభుత్వం పైన, గ్రామంలో ఉన్న వైఎస్సార్సీపీ నాయకుల పైన బురద జల్లుతున్నారని మాకివలస సర్పంచ్ మోహనరావు, ఎంపీటీసీ సభ్యుడు యాళ్ల అప్పలనాయుడులు తెలిపారు. ఒక దిన పత్రికలో తమ ఓట్లు తొలగించారని ప్రకటన చేశారని ఇది శుద్ధ అబద్ధమని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరి పేర్లు శుక్రవారం ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విధంగా తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. ఓటర్లు జాబితాలో వారి పేర్లు ఉన్నట్లు వీరు చూపించారు. శంబాన వెంకటరావు, శంబాన కనక రత్నం, రువ్వం అశిరినాయుడు, రువ్వ పాపమ్మ, రువ్వ అప్పారావులు పేర్లు జాబితాలో ఉన్నాయని వీరు తెలిపారు. తమ పేర్లు తొలగించారని వీరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని..ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. పేర్లు తొలగింపు చేసినట్లు వస్తున్న ఆరోపణలపై స్థానిక ఎన్నికల డీటీ శరత్ వద్ద ప్రస్తావించగా వారి పేర్లు తొలగించలేదన్నారు.

ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల



పాతపట్నం: తెంబూరులో ఓటర్ల జాబితాను చదివి వినిపిస్తున్న బీఎల్వో మధుబాల



నరసన్నపేట పట్టణ బీఎల్వోలకు ఓటర్ల జాబితా అందజేస్తున్న తహసీల్దార్ సింహాచలం



కొత్తూరు: ఓటర్ల జాబితాలను బీఎల్వోలకు అందజేస్తున్న డీటీలు

నరసన్నపేట: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలోని 82 పోలింగ్ కేంద్రాల్లో శుక్రవారం ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసినట్టు నరసన్నపేట తహసీల్దార్ ఎ.సింహాచలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాబితాలో ఎటువంటి అనుమానాలున్నా డిసెంబర్ తొమిదో తేదీ వరకూ ఫిర్యాదులు చేయవచ్చునన్నారు. అలాగే నవంబర్ 4, 5, డిసెంబర్ 2,3 తేదీల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక క్యాంపైన్ నిర్వహిస్తామని చెప్పారు. కొత్తగా ఓటర్గా చేరాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉందని.. ఎక్కడా స్థానికుల అనుమతులకు భిన్నంగా తొలగింపులు చేయలేదని స్పష్టం చేశారు. నరసన్నపేట పట్టణంలో ఉన్న బీఎల్వోలకు ఓటర్ల జాబితాలను తహసీల్దార్ అందజేశారు. కార్యక్రమంలో డీటీ సరిత, ఎన్నికల డీటీ శరత్, సిబ్బంది మురళి, శ్రీను ఉన్నారు.

పాతపట్నంలో..

పాతపట్నం: మండలంలోని 77 పోలింగ్ కేంద్రాల్లో శుక్రవారం ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేశామని తహసీలాదర్ కె.రవిచంద్ర తెలిపారు. తెంబూరు పంచాయతీ కార్యాలయంలో ఓటర్ల జాబితాను బీఎల్వోలు చదివి వినిపించారు. అభ్యంతాలు ఉంటే తెలియజేయాలన్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని 322 పోలింగ్ కేంద్రాల్లో నవంబర్ 4, 5, డిసెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వెల్లడించారు.డిసెంబర్ తొమ్మిదో తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించి పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు: కొత్తూరు మండల ముసాయిదా ఓటర్ల జాబితాలను ఆయా బీఎల్వోలకు ఉప తహసీల్దార్లు సత్యన్నారాయణ, అనంతకుమార్ అందజేశారు. వీటిని పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించాలని సూచించారు. ఆర్ఐ గిరిష్కుమార్ ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

• స్పీకర్ తమ్మినేని సీతారాం



కుళాయిలను ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని

పొందూరు: గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడం ద్వారా అభివృద్ధికి నిజమైన సారధిగా నిలుస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. గోకర్నపల్లి పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించారు. రూ. 40 లక్షల నిధులతో నిర్మించిన సచివాలయ భవనం, రూ. 65 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకు, మంచినీటి కుళాయిలను, రంగనాథపేటలో సీసీ రోడ్లు, కాలువలను ప్రారంభించారు. అలాగే రూ. 2.65 కోట్ల ఏఐబీ నిధులతో నిర్మించిన కావలి-తాడివలస బీటీ రోడ్డును స్పీకర్ ఆరంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోను పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్టు చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సాగు, తాగునీటి వనరులు, రోడ్లు, ప్రభుత్వ భవనాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలను సీఎం జగన్ సహాయంతో చేస్తున్నట్టు పేర్కొన్నారు. తనను నమ్మి గెలిపించిన నియోజకవర్గ ప్రజల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. నాలుగున్నరేళ్లలో ప్రతి సమస్యను పరిష్కరించానని వెల్లడించారు. ప్రజల అండదండలు, ఆశీస్సులు అందుతుండటంతోనే అభివృద్ధిని చేయగలుగుతున్నట్టు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు ప్రతాప్కుమార్, జేసీఎస్ కన్వీనర్ బాడాన క్రిష్ణ, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బాడాన సునీల్, పొందూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు గాడు నాగరాజు, సర్పంచ్ చింతాడ మాధురి, నాయకులు చింతాడ ప్రసాదరావు, రాజశేఖర్, జీవరత్నం, సీపాన రాజులునాయుడు ఉన్నారు.

దేవాలయాల నిర్మాణంతో భక్తిభావం

• ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



అమ్మవారి మండపాన్ని ప్రారంభిస్తున్న కృష్ణదాస్, కృష్ణచైతన్య

జలుమూరు: గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలతో ప్రజల్లో భక్తిభావం, ఆధ్యాత్మికత పెరుగుతోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సైరిగాం పంచాయతీ పరిధి లింగన్నాయుడుపేటలో గొండు భాస్కరరావు జ్ఞాపకార్థం తనయుడు శ్రీధర్ నిర్మాణం చేపట్టిన కృష్ణాలయం, మురళి కుమార్తె ప్రణిత జ్ఞాపకార్థం నిర్మించిన పాతపట్నం నీలమణి దుర్గ అమ్మవారు మండపాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీధర్ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనను ఆచరణలో పెట్టడం గొప్ప విషయమన్నారు. వీటితోపాటు తన తండ్రి భాస్కరరావు జ్ఞాపకార్థం సంక్రాంతి సమయంలో వైద్య శిబిరాలు, పేదలకు ఉపకరణాలు దానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ బీసీ జోనల్ ఇన్చార్జి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, స్థానిక సర్పంచ్ ధర్మాన అనిత, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, నాయకులు వెలమల అసిరినాయుడు, ధర్మాన రమణమూర్తి, పి.ముసలినాయుడు, వరుదు వంశీకృష్ణ, తులసీదాస్, ఎస్.రాజశేఖర్ ఉన్నారు.

3న విద్యార్థులకు ఎసెస్మెంట్ సర్వే పరీక్షలు



మాట్లాడుతున్న ఎంఈవోలు

నరసన్నపేట: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 3, 6, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వచ్చేనెల మూడో తేదీన జాతీయస్థాయి ఎసెస్మెంట్ సర్వే పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని ఎంఈవోలు శాంతారావు, దాలినాయుడు సూచించారు. స్థానిక విద్యాశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం ఇన్విజిలేటర్లకు పరీక్షల నిర్వహణపై అవగాహన నిర్వహించారు. ఈ పరీక్షల ఇన్విజిలేటర్లుగా డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 60 మందిని ఎంపిక చేసి వారికి శిక్షణ నిచ్చారు. ఈసందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ.. మండలంలో 50 పాఠశాలల్లో నిర్వహించనున్న పరీక్షలకు 1700 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎసెస్మెంట్ పరీక్ష ద్వారా విద్యార్థుల సామర్థ్యం తెలుస్తోందన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. తెలుగు, లెక్కలు, ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో పరీక్ష ఉంటుందన్నారు.

సంక్షిప్తంగా..

మురుగునీటి సమస్యను పరిష్కరించాలి

కొత్తూరు: కొత్తూరులోని కాలేజీ రోడ్డు (ఏబీ రోడ్డు)లో మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని ఈ ప్రాంతీయులు కోరారు. ఈ మేరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాలేజీ రోడ్డుకు ఆనుకొని ఉన్న కుటుంబాలకు చెందిన సభ్యులు రిలే నిరాహార దీక్షను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాదరావు మాట్లాడుతూ.. సమస్యకు కారణమైన కాలేజీ రోడ్డులో మూసివేసిన కల్వర్టును తెరిపించాలని కోరారు.

ఈక్రాప్తో బహుళ ప్రయోజనాలు

జలుమూరు: ఈక్రాప్ నమోదుతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని నరసన్నపేట ఏడీ రవీంద్రభారతి అన్నారు. లింగాలవలస రైతు భరోసా కేంద్రంలో రైతులు ఆయా వ్యవసాయ భూములకు ఈకేవైసీ చేసుకున్న నివేదికలను శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. ఏవో సురేష్కుమార్ పాల్గొన్నారు.

ఈక్రాప్ రైతుల జాబితా ప్రదర్శన

నరసన్నపేట: మండలంలోని 24 ఆర్బీకేల్లో ఈక్రాప్ చేయించుకున్న రైతుల జాబితాను ప్రదర్శించామని నరసన్నపేట వ్యవసాయాధికారి కె.సునీత తెలిపారు. మడపాంలో రైతుల వివరాలను ప్రదర్శించి గ్రామ సభ నిర్వహించారు. నవంబర్ ఒకటిన తుది జాబితా ప్రదర్శిస్తామన్నారు.

యాజమాన్య పద్ధతులతో సుడిదోమ నియంత్రణ

పోలాకి: వరిపంటను ఆశిస్తున్న సుడిదోమ నియంత్రణకు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని నరసన్నపేట ఏడీఏ రవీంద్రభారతి అన్నారు. కేవీకే శాస్త్రవేత్తల బృందంతో కలిసి తలసముద్రం, పోలాకి, గొల్లలవలస తదితర గ్రామాల్లో వరి పంటను శుక్రవారం పరిశీలించారు. పొట్టదశ నుంచి ఆఖరి గింజ పాలుపోసుకునేవరకు సుడిదోమ పంటను నష్టపరిచే అవకాశాలు ఉన్నందున సమగ్ర సస్యరక్షణ చేపట్టాలని రైతులకు సూచించారు. ఎసిఫేట్ లేదా ధయామిధాక్సిమ్ లేదా పైమట్రోజిన్ వంటి మందులు సిఫార్సుల మేరకు ఒకటికి రెండుసార్లు మార్పు చేస్తూ పిచికారీ చేయటం వల్ల సత్ఫలితాలు ఉంటాయన్నారు. కేవీకే శాస్త్రవేత్త భాగ్యలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి జీజీఎంపీ నిధులు



మాట్లాడుతున్న శ్రీరామ్మూర్తి

ఆమదాలవలస రూరల్: గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుందని మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నాడు-నేడు, జీజీఎంపీ నిధులతో చేపడుతున్న పనులపై సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్పీకర్ తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జీజీఎంపీ నిధులతో సీసీ రోడ్లు, మురుగుకాలువలు, విద్యుత్ స్తంభాలు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. పనుల ప్రగతిపై సిబ్బంది నిర్లక్ష్యం తగదన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు, ఈవోపీఆర్డీ డి.గోవిందరావు, సర్పంచ్లు ఎన్ని రామచంద్రరావు, గొంటి కృష్ణ, చిలకలపల్లి సురేష్ పాల్గొన్నారు.